

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 18 మార్చి 2025 పేజీలు 8


# ప్రొటోకాల్ వార్...!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే వర్సెస్ బీజేపీ కార్పొరేటర్
- ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులకు కార్పొరేటర్ మళ్లీ శంకుస్థాపనలు
- కార్యక్రమానికి అధికారులు పిలిచినా కార్పొరేటర్ రాలేదు.. బీఆర్ఎస్
- ప్రొటోకాల్ లేకుండా కార్యక్రమాలు అంటూ బీజేపీ మండిపాటు
- సోమవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో గులాబీ నాయకుల ఆందోళన, అరెస్ట్




హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్‌లో గులాబీ, కమలం పార్టీల మధ్య వార్ నెలకొన్నది. కొన్ని రోజులుగా అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల మధ్య ప్రొటోకాల్ లొల్లి తలెత్తగా, సోమవారం బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆందోళనలు అరెస్ట్‌లకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందిస్తూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి చేస్తున్న ఇలాంటి ఘటనలకు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

పనులకు మళ్లీ శంకుస్థాపనలు..

ఇటీవల మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సరస్వతీ నగర్, వీరన్నగుట్ట శిర్డీసాయి నగర్ కాలనీల్లో పలు అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. కానీ, ఆరోజు తనకు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేయడమేమిటనీ ప్రెస్‌మీట్ పెట్టి ఖండించారు. సోమవారం అవే పనులకు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మళ్లీ శంకుస్థాపనలు చేశారు. మిగతా 3లో



## రహ్మత్‌నగర్ కూడలిలో ఆక్రమణల తొలగింపు

### డివిజన్ అభివృద్ధి చెందాలంటే ముందుగా రోడ్లు మంచిగా ఉండాలి : కార్పొరేటర్ సీఎన్.రెడ్డి




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. రహ్మత్‌నగర్ చౌరస్తాలో వాహనదారులు, పాదచారులకు నిత్యం ఇబ్బందులు కల్గిస్తున్న అక్రమాలను జీహెచ్‌ఎంసీ శాఖ పట్టన ప్రణాలిక విభాగం అధికారులు సోమవారం తొలగించారు. ఈ మేరకు కూడలిలో ఉన్న సాయి వైన్స్ ఎదురుగా వెలిసిన షెడ్‌లను అలాగే రోడ్డు గుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న వ్యాపార సముదాయాలను అధికారులు తొలగించారు. అక్కడ కొంత సమయం ఉద్రిక్తత నెలకొన్నా మధురానాగర్ పీస్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కబెట్టారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ డివిజన్ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే ముందుగా రోడ్లు మంచిగా ఉండాలి. బస్తీలు కాలనీలుగా రూపాంతరం చెందాలన్న తలంపుతో నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రజలు ఉండగా ఉండి వాహనదారులకు ఇబ్బందులు కల్గిస్తున్న అక్రమాలను ఎవ్వరికి వారు తొలగించి డివిజన్ అబివృద్ధికి సహాకరించాలని సీఎన్.రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ శాఖ ఏసీపీ ప్రసీద, సెక్షన్ ఆఫీసర్ నరేష్ , మధురానగర్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్, పట్టన ప్రణాలిక శాఖ సిబ్బంది, పోలీసు సిబ్బంది, పలువురు కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా మారుస్తున్న నాయకత్వం


### -సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి



అమీర్ పేట,మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా మారుస్తోందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు.ఈ మేరకు సోమవారం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారదర్శకమైన పాలన జరగలేదన్నారు.ఆర్థిక వ్యవహారాల్లో కూడా అవకతవకలు జరిగాయన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుంటే కడుపు మండి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తలసరి ఆదాయం,వరి ఉత్పత్తి,జిసిసి ర్యాంకింగ్ వంటి విషయాల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు.దావోస్ పెట్టుబడుల గురించి ప్రస్తావించారు.రైతుల,మహిళల సంక్షేమం కోసం ఉత్తమ పథకాలను అమలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకత్వం జీర్ణించుకోలేకపోతోందని ఎద్దేవా చేశారు.ప్రణాళికబద్ధంగా ఆర్థిక ప్రగతి వైపు రాష్ట్రాన్ని నడిపిస్తుంటే అక్కసు వెళ్ళగక్కడం ఏమిటని కేటీఆర్ ను ప్రశ్నించారు.వీలైతే పాలనాపరమైన సూచనలు చేయాలి గానీ,అబద్ధాలు ఆడకూడదని హితవు పలికారు.

## వెయ్యి మాటల కన్నా ఒక ఫోటో ఎంతో గొప్పది

### ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని, ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ఫోటో కెమెరాలు కొనుగోలు చేసి ఫోటోగ్రఫీ ను అభివృద్ధి పరిచిన ఘనత హైదరాబాద్, త్రిపుర సంస్థానాలకే దక్కిందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఉత్తమ వార్త, తెలంగాణ పండుగలు, సాంస్కృతిక విభాగాల్లో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలైన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డులను అందజేశారు. అనంతరం ప్రసంగిస్తూ.. వెయ్యి మాటల కన్నా ఒక్క ఫోటో ఎంతో గొప్పదన్నారు. పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. చరిత్రలో రికార్డుగా ఉండి పోయేది ఫోటోలే అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని, కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని, భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అఖిల భారత రైస్ మిల్లెర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుడి దేవేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఖరీదు ఆరు లక్షలు...?



▶▶ చికిత్స పొందుతూ గిరిజనుడి మృతి

▶▶ హైడ్రామా మధ్య శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలింపు

▶▶ ఆసుపత్రి ముందు దర్నా..కేసు నమోదు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 17): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందడంతో ఓ ఆసుపత్రి యాజమాన్యం హైడ్రామా చేసింది. గుట్టుచప్పుడు కాకుండా శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసింది. పథకం ప్రకారం శవాన్ని ప్రభుత్వ దవాఖానాకు తరలించిన తరువాత విషయం తెలుసుకున్న బంధువులు ఆందోళన చేయడంతో వారు ఖంగుతిన్నారు. జరిగిన విషయాన్ని పోలీసులకు చేరవేయడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బారి బద్రతా ఏర్పాట్లు చేశారు. షాద్‌నగర్‌లో జరిఇగిన ఈ తతంగంలో మృతి చెందిన గిరిజనుడి ప్రాణానికి ఆసుపత్రి యాజమాన్యం ఆరు లక్షల రూపాయలు ఖరీదు కట్టినట్లు తెలుస్తుంది. స్థానికులు తెలిపన సమాచారం ప్రకారం సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేశంపేట మండలం కోనాయపల్లి గ్రామ పంచాయితీ లచ్చ్యా తండాకు చెందిన వాక్డావత్ సామ్య (50) ఈ నెల 14 న తీవ్ర జ్వరంతో పట్టణంలోని ఆర్ఎంపి వైద్యుడి వద్దకు వచ్చాడు. రోగిని పరిశీలించిన సదరు ఆర్ఎంపి అప్పటికే పట్టణంలో మల్టిస్పెషాలిటీ పేరుతో తాను ఏర్పాటుచేసిన బాలాజి ఆసుపత్రిలో చేరాలని సూచించాడు. ఆర్ఎంపి సూచనల మేరకు బాలాజి ఆసుపత్రిలో చేరిన సామ్యకు డెంగీ జ్వరం వచ్చినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువగా ఉండటంతో రెండు రోజులుగా చికిత్స నిర్వహిస్తూ ప్లేట్‌లెట్లను రోగికి అందించారు. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రి రోగి పరిస్థితి విషమించడంతో అతడికి సిపిఆర్ నిర్వహించినట్లు ఆసుపత్రిలో ఉన్న వారు చెబుతున్నారు. సీపిఆర్ నిర్వహించిన తరువాత అతడు చనిపోవడంతోనే బంధువులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పథకం ప్రకారం ప్రభుత్వాసుపత్రికి తరలించారని బంధువులు ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. అప్పటికే ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు అవాంచనీయ సంఘటనలు జరగకుండా బద్రతా ఏర్పాట్లు చేశారు.

ప్రాణం ఖరీదు ఆరు లక్షలు..?

ఆసుపత్రిలో గిరిజనుడు మృతి చెందడంతో ఆసుపత్రిలో ఉన్న వైద్యులను, ఆర్ఎంపిని పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం మధ్యాహ్నం వరకు ఆసుపత్రి ముందు గిరిజనులు బైఠాయించారు. ఈ నేపధ్యంలోనే సదరు ఆర్ఎంపి వైద్యుడు చేసేదేమి లేక చనిపోయిన గిరిజనుడి ప్రాణానికి ఆరులక్షల రూపాయలు ఖరీదు కట్టి మృతుడి కుటుంబ సభ్యులకు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడని స్పష్టమైన సమాచారం. ఇష్టం వచ్చినట్లు ఆసుపత్రులు తెరచుకుని, అద్దెకు వైద్యులను ఏర్పాటుచే యడం , ఇలాంటి సంఘటనలు జరిగినపుడు బాదితులకు డబ్బులు చెల్లించి చేతులు దులుపుకుపోవడం అలవాటుగా మారిందనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఈ విషయమై మృతుడి కుమారుడు రమేశ్ తన తండ్రి మరణంపై ఆసుపత్రి సిబ్బందిపైనే అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రజల సౌకర్యార్థమే సాండ్ బజార్లు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి






రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : ప్రభుత్వం ప్రజల వద్దకు చేరువలో ఇసుకను ఉంచాలనే ఉద్దేశ్యంలో భాగంగా ఇల్లు కట్టుకోవడానికి నాణ్యమైన ఇసుక అందించేందుకు ప్రజలకు సాండ్ బజార్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం నాడు రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావత్‌తో కలిసి అబ్దుల్లాపూర్మెట్‌లో ప్రజలకు నాణ్యమైన ధరలు అందుబాటులో ఉండేందుకు సాండ్ బజార్‌ను రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళారులు వారి ఇష్టానుసారం రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించిన ప్రభుత్వం సన్న ఇసుకకు రూ.1800/-లు, దొడ్డు ఇసుకకు రూ.1600/-ల చొప్పున ఆన్‌లైన్ బుక్ చేసినట్లయితే వారికి ఇసుక పంపడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ నుండి తీసుకెళ్ళే రవాణా చార్జి అదనంగా ఉంటుందని తెలియజేశారు. ఈ ఇసుక 365 రోజులు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎండీసీ ఎండి సుశీల్ కుమార్, నర్సిరెడ్డి, బిల్డర్లు స్థానికులు, లారీ యజమాను తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో దాడి ఆసుపత్రిలో చికిత్సపొందతూ వ్యక్తి మృతి

జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి.17): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో ఈ నెల 12 న అందజ సాయంత్రము ఏడు గంటల సమయంలో పల్లె అనంత రాములు ను అదే గ్రామానికి చెందిన దాయాదులు దాడి చేశారని స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్. ఐ. కథనము ప్రకారము పాత కక్షలతో డబ్బుల గురించి అప్పుడప్పుడు గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 12 న దాయాదులు మూకుమ్మడిగా అతని పై ఎల్లమ్మ. రమంజమ్మ. లడ్డు అనే పై పేర్కొన్న వ్యక్తులు కట్టెలతో కొట్టినరాని ఎస్ఐ తెలిపారు. బాధితుడు షాద్ నగర్ లో నీ బుగ్గరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 16 నాడు తెల్లవారు జామున మూడుగంటల కు మరణిం చడాని ఎస్ఐ తెలిపారు. సోమవారంనాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్టు మార్టము కు పంపించి నిదితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

తెలంగాణ వాసులు దుర్మరణం





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 17) : అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదంలో తెలం గాణ వాసులు ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతి నిధులు మోహన్‌రెడ్డి, పవిత్రాదేవి దంపతులుకు ఇద్దరు కూమర్తెలు మొదటి కూతురు ప్రియాంక రెడ్డి, రెండవ కూతురు ప్రగతిరెడ్డి అమెరికాలోఇద్దరు కూతుళ్ళు స్థిరపడ్డారు. రెండవ కూతురు ప్రగతిరెడ్డి (35) ఆమే కుమారుడు అర్విన్ (6) ఆమే అత్త సునిత (56) అమెరికాలోని ఫ్లోరిడాలో ఆదివారం తెల్లవారుజామున సమయం 3.30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. టేకులపల్లి గ్రామంలో ప్రగతిరెడ్డి, ఆమే కుమారుడు, అత్త మృతి చెందడంతో మోహన్‌రెడ్డి ఇంటి వద్ద విషాద చాయలు అలుముకున్నాయి.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

★సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్




కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 17): ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సీఐటియు ఆధ్వర్యంలో సోమవారం తాహసీల్దార్ కార్యాలయం ముందు ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ...ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పనిభారం తగ్గించాలని,ప్రతి నెల 18 వేల వేతనం చెల్లించాలని,ప్రభుత్వ గుర్తింపు కార్డు, పీఫ్, ఈఎస్ఐ కార్డులు, 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. గత 20 సంవత్సరాలు సేవలు అందిస్తున్న ప్రభుత్వ వారి సమస్యలు గుర్తించక పోవడం సిగ్గుచేటని అన్నారు. గత ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కనందుకే ప్రభుత్వానికి చరమగీతం పాడారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అవుతున్న ఆశా వర్కర్లకు మ్యానిపెస్టోలో పెట్టిన హామీలను నెరవేచ్చలేదని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆశావర్కర్లతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని 19న కలెక్టరేట్ ముట్టడి, 21న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా, 24 న చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సరస్వతి, చంద్రకళ,ముంతాజ్ బేగం, ఆఫ్రోజ్,అనిత, రేణుక, శారద, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామము లో మృతు నీ కుటుంబానికి ఆటో యు నియాన్ ఆర్థిక సహాయం



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్.( మార్చి.17): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో ఆటో డ్రైవర్ అనంత రాములు అనే వ్యక్తి దాయాదుల వ్యక్తి గత ఘర్షణలో మరణించిన కుటుంబానికి ఆటో యు నియాన్ తరపున ఐదు వేల రూపాయలు దహన సంస్కార కర్చులకూ మృతుని బార్య కు మల్లేష్. విశ్వనాథ ము. మరియు ఆటో డ్రైవర్ లు ఇచ్చినట్టు వారు తెలిపారు.

# మాజీ సర్పంచ్‌కు గుడిసెకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని దుండగులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 17): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన మాజీ సర్పంచ్ నేనావత్ చందునాయక్ తాండసమీపంలోని వ్యవసాయపొలం వద్ద నివాసం ఉంటున్న పూరిగుడిసెకు సోమవారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టినట్లు కాంగ్రెస్ నాయకులు నేనావత్ రవినాయక్ తెలిపారు. కుమారుడు, కోడలు చెట్లగుట్టతాండలోని ఇంట్లో నివాసం ఉంటుండగా చందునాయక్, ఆయన భార్యతో కలిసి తాండ సమీపంలోని వ్యవసాయపొలం వద్ద ఉన్న పూరిగుడిసెలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అయితే చందునాయక్, ఆయన భార్య ఇద్దరు సోమవారం చౌటకుంటతాండలో జరిగిన శుభకార్యానికి వెళ్ళగా మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మాజీ సర్పంచ్ గుడిసెకు నిప్పుపెట్టినట్లు, శుభకార్యం అనంతరం తిరిగి వచ్చి చూసేసరికి గుడిసె పూర్తిగా దగ్ధమై అందులోని బియ్యం, నిత్యావసరాలతో పాటు దుస్తులు, పంటల సాగుకు నిల్వ వుంచిన యూరియా బస్తాలు కాలి బూడిదైనట్లు తాండ నాయకులు రవినాయక్ వివరించారు. సంబంధితశాఖల అధికారులు స్పందించి గుడిసెకు నిప్పుపెట్టిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టి, మాజీ సర్పంచ్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రవినాయక్ కోరారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 17): కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామానికి చెందిన ఎన్.సునితకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా విడుదలైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అందించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహాకారంతో ముఖ్యమంత్రి సహయ నిధి ద్వారా అందించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీఎంఆర్ఎఫ్ చెక్కు పొందిన లబ్దిదారుని భర్త రేవంత్‌రెడ్డికి కృతజ్ఞులు తెలిపారు.

## డి. ఆశోక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఉద్యోగ సంఘాల నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వాటర్‌వర్క్స్ ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో దివంగత నేత డి. ఆశోక్ సంతాప సభ కార్యక్రమం సోమవారం గోషామహల్‌లోని ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జలమండలి యూనియన్ అధ్యక్షులు చవ్వా సతీష్‌కుమార్,వాటర్‌వర్క్స్ యూనియన్ అధ్యక్షులు కె. రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి శేఖర్,రాఘవేందర్‌రాజు,ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి. లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శి బాణపురం నర్సింగ్‌రావు,చైర్మన్ శంకర్ ప్రకాష్,విశ్వనాథ్,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్,అసోసియేట్ ప్రెసిడెంట్ బి. ఆశోక్,మేనేజర్ బి. సత్యనారాయణ,ఎం. ప్రేమ్‌కుమార్,డి. యాదగిరి,దుర్గా ప్రసాద్,అజయ్‌నాథ్,మొఘలయ్య, ఎం. రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత డి. ఆశోక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి. ఆశోక్ లాంటి నాయకుడు జలమండలిలో లేకపోవడం ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు తీరనిలోటుకు గురిచేసిందన్నారు. ఆయన ఆశయ సాధనకోసం తమవంతు కృషి చేయాలని యూనియన్ నేతలు పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మెవా ప్రెసిడెంట్ అక్తర్ అలీ పెద్ద సంఖ్యలో వాటర్‌వర్క్స్ కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్‌గంజ్ శంకర్‌బాగ్‌లోని శ్రీతుల్జా భవాని ఆలయానికి నూతన పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃఉస్మాన్‌గంజ్ శంకర్‌బాగ్‌లోని శ్రీ తుల్జా భవాని దేవాలయానికి నూతన పాలకవర్గం ఏర్పాటు అయింది. ఈమేరకు సోమవారం నూతన పాలకవర్గం ప్రత్యేకంగా దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సాంబశివరావుల సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ నూతన పాలక వర్గం చైర్మన్‌గాఎస్. యోగేందర్‌నాథ్,ఆలయ కమిటీ సభ్యులుగా భక్త సునీల్‌కుమార్,సి. హరిష్‌కుమార్,శేగి శ్రీనివాస్,షన్ను,అఖిలేష్ వ్యాస్,లింగం బంతి హరికృష్ణ,ఎం. వినోద్‌తోపాటు ఎక్స్ ఆఫిషియో సభ్యులుగా రత్నేష్ వాజ్‌పాయిలు సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పదవి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పి. రాంబాబు గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎస్.కె. ఆశోక్‌కుమార్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నేత కైలాష్ సజ్జన్,సీనియర్ పూజారి సతీష్ వాజ్‌పాయి,స్థానిక నేతలు కె. ధన్‌రాజ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నూతనంగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన నూతన ఆలయ కమిటీ పాలకవర్గం ప్రతినిధులనుకల్పి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

## చేనేత దుస్తులు దరిద్దాం.. నేతన్నకు అండగా ఉందాం

**- టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త**



హయత్ నగర్, మేజర్ న్యూస్‌ః చేనేత దుస్తులు దరించి, మన నేతన్నలకు అండగా ఉందామని టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చేనేత కళల్ని ప్రోత్సహించాడానికి ప్రతీ సోమవారం చేనేత వస్త్రాన్ని ధరించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమన్నారు. ఈ వస్త్రాలు చేనేత కార్మికుల కళా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తూ, వారి నాణ్యమైన పని తీరును కనబరుస్తూ ఎంతో సౌకర్యంగా ఉంటాయని చెప్పారు.

# ప్రొటోకాల్ వార్..!





**మొదటిపేజీ తరువాయి...** దీంతో బీఆర్ ఎస్ డివిజన్ నాయకులు ఆయా కార్యక్రమాలను అడ్డుకునేందుకు ఆందోళన చేశారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా..

మన్సూరాబాద్ డివిజన్‌లోని సరస్వతీనగర్‌లో సోమవారం కార్పొరేటర్ శంకుస్థాపన కార్యక్రమాలను అడ్డుకునేందుకు స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ధర్నాలు చేశారు. ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమం గురించి తెలిసిన స్థానిక ఎస్సై ఇరు పార్టీల నాయకుల మధ్య ఎలాంటి గొడవలకు చోటివ్వకుండా బందోబస్తు చేపట్టారు. అనంతరం వీరన్నగుట్ట శిర్డీసాయినగర్ కాలనీలో కార్పొరేటర్ చేస్తున్న శంకుస్థాపనలు ఆపేందుకు బీఆర్ ఎస్ యువనాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులు ప్రొటెస్ట్ చేసేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న హయత్‌నగర్ సీఐ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వారిని వారించారు. అయినా వారు వినకపోవడంతో అరెస్ట్ చేసేందుకు తీసుకెళ్తుండగా, బీఆర్ ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం పోలీసులు అరెస్ట్ చేసిన వారిని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసే గొడవలు సృష్టిస్తున్నాయి..

– ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్ డివిజన్‌లో మేము చేసిన శంకుస్థాపన కార్యక్రమాలకు అధికారులు స్థానిక కార్పొరేటర్‌కు సమాచారం ఇచ్చినా ఆయన రాలేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. దీంతో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించామని, వాటికి మళ్లీ శంకుస్థానలు చేయడమేంటని ప్రశ్నించారు. తమ పార్టీ నాయకులను రెచ్చగొడుతూ ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేంద్రం బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండడంతో ఆ రెండు పార్టీలు కలిసే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ మాజీ ఎంపీతో ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు నిత్యం కలుస్తున్నారని, వారికి ఏదైనా అవసరమైతే ఆ మాజీ ఎంపీని ఆశ్రయిస్తూ పనులు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ ఎస్ నాయకులపై దాడులు, రెచ్చగొట్టే ప్రయాత్నాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

కార్పొరేటర్ రెచ్చగొట్టే పనులు చేస్తున్నారు..

– బీఆర్ ఎస్ యూత్ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి

మన్సూరాబాద్ డివిజన్‌లో ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసినా కూడా స్థానిక కార్పొరేటర్ ప్రొటోకాల్ పాటించలేదంటూ బీఆర్ ఎస్ నాయకులను రెచ్చగొట్టి మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని బీఆర్ ఎస్ యూత్ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆరోపించారు. సరస్వతీ నగర్‌లో శాంతియుతంగా ప్రొటెస్ట్ చేశామని, వీరన్నగుట్టకు వచ్చాక స్థానిక పోలీసులు దుర్భాషలాడుతూ తమపై దాడి చేశారన్నారు. కాగా, డివిజన్ పరిధిలో చోటుచేసుకుంటున్న ఇలాంటి ఘటలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు, నాయకుల మధ్య వార్‌తో అభివృద్ధి ముందుకు సాగుతుందా అని ప్రశ్నిస్తున్నారు.

## ఎమ్మెల్యే పాలన నియంతలా మారింది

**- సోమవారం ఘటనతో ఆయన తత్వం తేటతెల్లమయ్యింది - మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్‌ః ఎల్బీనగర్ ఎమ్మెల్యే పాలన నియంతలా మారిందని, సోమవారం జరిగిన ఘటనతో ఆయన తత్వం తేటతెల్లమయ్యిందని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కార్పొరేటర్ మాట్లాడుతూ తాను డివిజన్ అభివృద్ధి కోసం జీహెచ్‌ఎంసీ నుంచి తీసుకువచ్చిన నిధులతో ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఎవరు నిధులు తీసుకువచ్చి పనులు చేయిస్తున్నారో ప్రజలకు తెలుసన్నారు. తాను సోమవారం శంకుస్థాపనలు చేసేందుకు వెళ్తుండగా, కొంతమంది యువకులను దాడులకు ఉసిగోల్పారని ఆరోపించారు. మన్సూరాబాద్ డివిజన్ సరస్వతీనగర్ కాలనీలో పోలీసుల సహకారంతో ఇనాగ్రేషన్ చేసుకుని వెళ్తుండగా, అప్పటికే అక్కడ ఉన్న బీఆర్ ఎస్ నాయకులను కూడా వెళ్లాలని పోలీసులు చెప్పగా వారు వెళ్లిపోతున్నామని చెప్పి, తనను వెంబడిస్తూ బొమ్మల గుడి వరకు వచ్చారని, అప్పటికే పోలీసులు తనను నిలిపివేసినట్లు చెప్పారు. ఐనా కూడా వీరన్నగుట్టలో తాను శంకుస్థాపన చేసే స్థలానికి ఎమ్మెల్యే స్టిక్కర్‌తో ఓ కార్‌ను తీసుకువచ్చి అడ్డుగా పెట్టారని చెప్పారు. పోలీసులు వారిని స్టేషన్‌కు తరలిస్తే ఎమ్మెల్యే వచ్చి వారికి వంతపాడుతూ ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధు యాష్కీ గౌడ్ రెండు పర్యటనలు చేయగానే తట్టుకోలేక తాము కూడా ఆయనతో కలిశామని మాట్లాడుతూ తన కుటిల బుద్ధి బయటపెడుతున్నాడన్నారు. నియోజకవర్గంలో ఉన్న ముగ్గురు బీజేపీ కార్యకర్తలు హనీమూన్ అంటూ వక్రబుద్ధితో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజల కోసం తాము సహకరించినా ఎమ్మెల్యే సహకరించకుండా కుట్రలు పన్నుతూ గొడలు సృష్టించడం తగదని హితవు పలికారు. ఎమ్మెల్యే కుట్రలు తెలిసే తాను పోలీసు ఉన్నతాధికారులకు ముందురోజు సమాచారం అందించినట్లు గుర్తు చేశారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRSTCLASS RANGA REDDY DISTRICT COURTS, AT: HAYATHNAGAR
O.S.No. 157 of 2025

Between:
1. Smt. Kondapaturi Gnaneswari W/o. Late. Kondapaturi Talpa Sai Babu, aged 53 years, Occ: House Wife, R/o.H.No.6-3-807B, N.G.O's Colony, Vanasthalipuram, Hyderabad. 2. Kondapaturi Alekhya W/o.Pratik Ramanamurthy Vangala D/o. Late.Kondapaturi Talpa Sai Babu aged 35 years, Occ: House Wife, R/o.H.No.6-3-807B, N.G.O's Colony, Vanasthalipuram, Hyderabad. Presently R/o.H.No.1/880, Narayandarshan Society, Near Narayanvidya Vihar School, Bharuch, Bharuch, Narmada Nagar, Gujarat- 392015
And
1. The Tahasildar, Hayathnagar Office, RTC Supervisors Colony, Hayathnagar, R.R. District, Telangana- 501 505.
2. All Concerned. ... Defendants
To
All Concerned.
Whereas the above named plaintiffs filed the above suit., for declaration of the plaintiffs as legal heirs of Late. Kondapaturi.Sai Babu, in respect of blow mentioned schedule property. The matter is posted for any objections from any concern. Hence, if any person or persons are having any objections or claims, they may appear before this court on 28-03-2025 at 10-30 a.m., either in person or through an Advocate, duly instructed by the concern person or persons, with all relevant documents, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that House bearing No.B-807 (Municipal No.6-3-807) in category LIG in phase-III in Sy.No.201 in the site measuring 133.33. Sq.Yards or 111.48 Sq.Mts,, with a plinth areas 38.72 Yards or 32.37 Sq.Mts, situated at Vanasthalipuram Residential Complex, N.G.O's Colony, Saheb Nagar Kalan, L.B.Nagar Municipality, Hayathnagar (Mandal) R.R.District, bounded by: North : 7.62 Mtrs., Road. South : H.No.B-810 East : H.No.B-806. West : H.No.B-808.

(BY ORDER OF THE HON'BLE COURT)
T.B.B.Krishna Mohan, Advocate,
H.No.6-3-788, N.G.O's Colony,
Vanasthalipuram, Hyderabad.

## జీహెచ్ఎంసి చైన్‌మెన్‌ల అవినీతిపై ప్రజావాణిలో ఫిర్యాదు

**దళిత చైతన్య సంఘం అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న చైన్‌మెన్ (మున్షి) ల అవినీతి మితిమీరి పోతుందని దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావానిలో చైన్‌మెన్‌ను స్థానచలనం చేయాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా జీహెచ్ఎంసి పరిధిలోని సర్కిల్‌తో పాటు సికింద్రాబాద్, బేగంపేట్ సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని వాటికి కారణం టౌన్ ప్లానింగ్‌సెక్షన్‌లో విధులు నిర్వహించే చైన్‌మెన్‌లే అని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ భవన నిర్మాణాలు జరుగుతున్నాయో పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత వారిదే ఉంటుందని కానీ వారు నిర్మాణదారులతో లోపాయికారి ఒప్పందం చేసుకొని ధనార్జనే ధ్యేయంగా సెక్షన్ ఆఫీసర్, ఏసిపి లను మేనేజ్ చేస్తూ అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. వారికి నెలకు వచ్చే జీతం కన్నా నాలుగు, ఐదు రెట్లు భవన నిర్మాణదారుల వద్ద వసూలు చేస్తున్నారని చెప్పారు. గత కొద్ది సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ సర్కిల్ మొత్తాన్ని వారి గుప్పిట్లో పెట్టుకుంటున్నారని ఆరోపించారు. చైన్‌మెన్‌ల ఆదాయానికి మించిన ఆస్తులపై కూడా త్వరలో ఏసీబీకి ఫిర్యాదు చేయనున్నట్లు ముప్పిడి స్పష్టం చేశారు.

## తాగునీటి సమస్యపై జీఎంను కలిసిన కాంగ్రెస్ నేతలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ కాంగ్రెస్ నేతలు సోమవారం డివిజన్ ప్రజలకు సరిపడా తాగునీరు సరఫరా చేయాలని కోరుతూ వాటర్ బోర్డు అధికారులను కలిశారు.. డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహా యాదవ్, సుంకన్న, చెల్లయ్య, ఆదిరెడ్డి, గోపాల్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు జిఎం ప్రభాకర్‌రావును కలిసి వినతిపత్రం అందజేసారు. వాటర్ తక్కువగా వస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని జిఎంకు వివరించారు. కాంగ్రెస్ నేతల వినతిపై స్పందించిన జిఎం నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## హస్తంలోకి కారు పార్టీ నాయకులు, కార్యకర్తలు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. బోరబండ డివిజన్ భరత్‌నగర్ బస్తీ మాజీ అధ్యక్ష్యులు, బీఆర్ఎస్ పార్టీ నేత మహ్మద్ గౌస్ మోహినుద్దీన్ (ఖలీల్) ఆ పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలతో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన వీరందరికి పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం సుల్తాన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రాజాపాలన విధానం నచ్చి అలాగే ఇక్కడ బాబా ఫసియుద్దీన్ ఎల్లవేళల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న విధానానికి ఆకర్షితులు అవుతున్న వారు హస్తం పార్టీ వైపు చూస్తున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగు గుర్తింపు అభిస్తుంది, ఆ దిశగా ఎల్లప్పుడు బాబా మీకు అండగా ఉంటారని పార్టీలో చేరిన వారికి సుల్తాన భరోసా కల్పించారు. పార్టీలో చేరిన వారిలో రాజప్ప, అక్తర్, మోయిన్, హమీద్, రహ్మన్ , సల్మాన్, పర్వీన్, షాహీన్ తదితరులు ఉండగా కాంగ్రెస్ పార్టీ నేతలు కాసుల మహేష్ గౌడ్, మున్న తదితరులు పాల్గొన్నారు.

## 19న జవహర్‌నగర్ తైబజార్ వేలం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎప్రిల్ 1 నుంచి 2026 మార్చ్ 31 వరకు నిర్వహించనున్న తైబజార్ (కూరగాయల మార్కెట్)కు ఈనెల 19న బుదవారం వేలం వేయనున్నట్లు కమిషనర్ ఎన్ వసంత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలం పాట ప్రారంభమవుతుందని, వేలంలో పాల్గొనే పాటదారులు జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ పేరిట నేషనల్ బ్యాంకులో రూ. 2 లక్షలను డిపాజిట్ చేసి మూడు చెక్కులను అధికారులకు సమర్పించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలం పూర్తైననంతరం 10 రోజుల తర్వాత రూ. 2లక్షలను తిరిగి చెల్లిస్తామన్నారు. వేలం దక్కించుకున్న పాటదారుడు వేలం మొత్తంలో 4వ వంతు రుపాయలను 3 రోజులలో కార్యలయంలో చెల్లించాలని సూచించారు. మిగతా నగదును జూన్, సెప్టెంబర్, డిసెంబర్ 31లోపు కిస్తుల రూపంలో చెల్లించాలని, ఒకవేల సరైన సమయంలో కిస్తులు చెల్లించకుంటే వేలంను రద్దు చేసి తిరిగి వేలం నిర్వహిస్తామన్నారు. కార్పోరేషన్ కార్యాలయానికి ఎలాంటి బకాయిలు ఉన్నా వారిని అనుమతించమని పేర్కొన్నారు.

## వసూల్ రాజా ఇసుకమల్ల శీను పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు...**



కా(ప్రా:(మేజర్ న్యూస్)శివ సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు ఇసుక మల్ల శ్రీనివాసు పై సోమవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శివ సాయి నగర్ కాలనీ అధ్యక్షునిగా పేరు చెప్పుకుంటూ కాలనీలో నిర్మాణదారులను బెదిరిస్తూ,అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ఆరోపిస్తూ
మనోజ్ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షుడు శివరాజ్,సోమ రాకేష్ లు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. గత కొన్నీ రోజులుగా ఆర్టీసీ కాలనీ, శివ సాయి నగర్ కాలనీ అధ్యక్షుడిగా చెప్పుకుంటూ చుట్టుప్రక్కల కాలనిలో సోషల్ మీడియా ద్వారా తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అంతేగాక జవహర్ నగర్ పోలీసులు ఇసుకమల్ల శీను ఆగడాలపై కేసు జీడి ఎంట్రీ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారని వివరించారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేనటువంటి సంబంధంలేని వ్యక్తులపై అరెస్టు అనే అబద్ధపు వార్తలు సృష్టించారని ఆరోపించారు. తమపై తప్పుడు ప్రచారం చేస్తూ, మానసికంగా శారీరకంగా అవమానించిన ఇసుకమల్ల శీను పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముత్యాల శ్రీనివాస్ కు బెస్ట్ ఫోటో జర్నలిస్ట్ అవార్డు



చార్మినార్, మేజర్ న్యూస్:హెచ్ యూజే కార్యవర్గ సభ్యులు, టియుడబ్ల్యూజే సోషల్ మీడియా కమిటీ రాష్ట్ర సభ్యులు ముత్యాల శ్రీనివాస్(ఈనాడు) ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును ముత్యాల శ్రీనివాస్ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా తీసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ లు రాజకీయ ప్రముఖులు ముత్యాల శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేశారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



కొండాపూర్,మేజర్ న్యూస్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ ఇందిరానగర్ ఇందిరానగర్ లోని "మస్జీద్-ఈ- హజా దిలవర్ షా బేగం" మస్జీద్ వద్ద ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుకు వెళ్ళిన కార్పొరేటర్ రాగం ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ...30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చెయ్యడం ఆచారమని పేర్కొన్నారు. రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్, సయ్యద్ నయీమ్, అఫ్జల్, ఖాసీం, మహముద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వనస్థలిపురం-జాగృతి అభ్యుదయ సంఘం వారిచే ఒక్క రూపాయికే పిచ్చుక గూళ్ల సెట్ - డాగ్ వాటర్ బౌల్స్ పంపిణీ

**పిచ్చుకలు నిజమైన నేస్తాలు : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

**జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : భావన శ్రీనివాస్**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపిచ్చుకలు పర్యావరణానికి, మానవులకు మచి నేస్తాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం లయన్స్ క్లబ్ వనస్థలిపురం, జాగృతి అభ్యుదయ సంఘం వారి సంయుక్త ఆధ్వర్యంలో పిచ్చుక గూళ్ళు, నీళ్ల తొట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణ కోసం జాగృతి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్, పర్యావరణ ప్రేమికులు భావన శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం, మానవ జాతి మనుగడ కోసం ఉపయోగపడే వృక్ష జాతితో పాటు పక్షులను కూడా పరిరక్షించుకోవాలని




అలాంటి పక్షి జాతి వేసవిలో నీరు దొరక్క అల్లాడుతుంటాయని వాటి కోసం మనం నీటిని అందించే ప్రక్రియలో భాగస్వాములం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వెటర్నరీ అధికారి డాక్టర్ యాదగిరి, జాగృతి అభ్యుద య సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షులు విట్టా ధూరయ్య ఎస్.జె.ఎస్ నందకిషోర్, ఎ మల్లికార్జున్, జాగృతి అభ్యుదయ సంఘం కార్యదర్శి శ్రీరంగనాద్, వేణుమాధవ్, వై. పద్మజ, రవీందర్‌రెడ్డి, నీరజ్, డాక్టర్ బొగ్గు సురేష్, విష్ణు, మోహన్, సంధ్యారాణి, పెయింటర్స్ యూనియర్ అధ్యక్షులు లక్ష్మణ్, మంగపతిరావు, పర్యావరణ ప్రేమికులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో సోమవారం రంజాన్ మాసం సందర్భంగా రాజీవ్‌గాంధీ నగర్ ఈ బ్లాక్ అధ్యక్షుడు సలావుద్దీన్ సొంత నిధులతో సుమారు 200 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్ పాల్గొని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేయించారు. - అల్లాపూర్ మేజర్‌న్యూస్

## వేసవిలో నీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవి కాలంలో నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక దృష్టి సారించి అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్ తెలిపారు. సోమవారం ఆమె, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్, ఈస్ట్ ఇందిరా నెహ్రూనగర్ లలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా పవర్ బోరుకు సంబంధించిన నీటి వాల్వ్ పాడైపోవడంతో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీల వాసులు, కార్పొరేట్ ను కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్లోని అన్ని కాలనీలో వేసవి కాలంలో నీటి సమస్య నివారణకు సత్వర చర్యలు తీసుకుంటు న్నానని చెప్పారు. అవసరమైతే సొంత నిధులు ఖర్చు చేసి పెట్టి ఈ 10 నీటి వాల్వ్ ను మరమ్మతులు చేయిస్తానని ఈ సంద ర్భంగా స్థానిక ప్రజలకు ఆమె హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివిజన్ నాయకులు పిట్ల నందు, సిద్ధిరాములు, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు కృతజ్ఞతలు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులకు సహ కరించినందుకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుతున్నానని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన కాలనీవాసు లతో వెళ్ళి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేం దర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవా దాలు తెలియజేశారు. అదే విధంగా రైల్వే వివాదాల్లో ఉన్న రాజీవ్ గాంధీనగర్ నివాసి తులకు న్యాయం చేయాలని కార్పొరేటర్ కోరారు. దీనికి వెంటనే ఎంపీ రాజేందర్ స్పందించి, సంబంధిత రైల్వే ఉన్నతాధికారు లతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని మీకు భయమేమి లేదని, స్థానికులకు తాను అండ గా ఉంటానని భరోసానిచ్చారు. కార్పొరేటర్ వినతి మేరకు, మల్కాజిగిరి ప్రాంతంలోని కాలనీలకు పవర్ బోర్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా ఎంపీ హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ వాసులు యాకుబ్ రెడ్డి, ప్రదీప్,మహేం దర్,మౌనిష్,ఇంతియాజ్, పవన్, అశోక్,చారీ, నాని, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య రంగానికి 20 బడ్జెట్ కేటాయించాలి

### - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో విద్య రంగానికి 20% నిధులు కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. సోమవారం ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో.. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ విద్య రంగంలో దేశంలో చివరి స్థానంలో ఉండడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ ప్రాముఖ్యతను గుర్తించాలని, ఈ బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు కేటాయించవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల మూసివేతను తక్షణమే నిలిపివేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల సమస్యలను పరిష్కరించి, మౌలిక సౌకర్యాలు కల్పించి, బలోపితం చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్ ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ కోరారు. రాష్ట్రంలో 90% పైగాఉన్న అట్టడుగువర్గాలు అభివృద్ధి పథంలో పయనించాలంటే విద్యకు అధిక నిధులు కేటాయించి వారి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రేయింబర్సుమెంట్ కూడా వెంటనే చెల్లించాలని అన్నారు. అలాగే రాష్ట్ర విద్య కమిషన్ రిపోర్ట్ ను వెంటనే అమలు చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు.

## ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా డివిజన్ అభివృద్ధి ఆగదు

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కార్వాన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎవరెన్నీ అడ్డంకులు సృష్టించిన హస్తినాపురం డివిజన్ అభివృద్ధి ని ఆపలేరని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపూర్ డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్ కాలనీలో 25 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అట్టి పనులను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కొందరు నాయకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో అనేకమార్లు డివిజన్ కు అవసరం ఉన్న నిధులు మంజూరు చేయకుండా ప్రజాప్రతినిధులను ఇబ్బందులు గురి చేశారని అన్నారు. ఇప్పుడు ఆ లాంటి పరిస్థితి లేదని, అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గంగాధర్ ,హనుమంత్ రెడ్డి, మమతా, మల్లేష్ గౌడ్ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్‌కు డాక్టరేట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ లోని గణిత విభాగం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'బీజ గణిత విధానంలో వైబ్రేషనల్ హామిల్టోనియన్ ఉపయోగించి పాలిటామిక్ అణువుల వైబ్రేషనల్ ఫ్రీక్వెన్సీలను అధ్యయనం'చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ స్కూల్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.విజయశేఖర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శ్రీనివాస్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రం, అనువర్తిత గణితం, మాలిక్యులర్ స్పెక్ట్రోస్కోపీని అనుసంధానించే ఒక వినూత్న అధ్యయనాన్ని నిర్వహించారు. ఆయన పరిశోధన వైబ్రేషనల్ హామిల్టోనియన్ లను మోడల్ చేయడానికి సమరూప-అడాప్టెడ్ వన్-డైమన్షనల్ లై బీజగణిత చట్రాన్ని ఉపయోగిస్తుంది. డైక్లోరిన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, ఆక్సిజన్ డైఫ్లోరైడ్, సిలేన్, నాఫ్తలీన్ వంటి పాలిటామిక్ అణువులలో ప్రాథమిక, అధిక ఓవర్ టోన్ పౌన:పున్యాల ఖచ్చితమైన గణనలను అనుమతిస్తుంది.అంతేకాక, పర్యావరణ పర్యవేక్షణ, వాతావరణ రసాయన శాస్త్రం, పదార్థ శాస్త్రం, ఔషధాలలో విస్తృత ప్రభావాన్ని చూపుతుంది.పరమాణు కంపనాల అవగాహనను అభివృద్ధి చేయడం ద్వారా, ఆయన పరిశోధన స్థిరమైన సాంకేతికతలు, రసాయన విశ్లేషణలలో అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. డాక్టర్ శ్రీనివాస్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్, గణిత శాస్త్ర విభాగాపతి డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓయూ వీసి,నియంతను మించిపోయారు

**- విద్యా ర్థి ఉద్యమాలపై ఆంక్షలా - మాలమహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీలో, విద్యార్థి ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న, వీ.సి నిర్ణయం అప్రజాస్వామిక, నియంతల పోకడ అని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. డా. పబ్బతి శ్రీకృష్ణ అభ్యంత రం వ్యక్తం చేశారు. సోమవారం ట్యాంక్ బండ్, డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ...ఉమ్మడి తెలుగు రాష్ట్ర పాలకులు, నాటి వైస్ ఛాన్స్ లర్ లు యూనివర్సిటీలో జరిగిన ఉద్యమాలను అడ్డుకోలేదని, ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం మాట్లాడే స్వేచ్ఛ, హక్కులు, ప్రజల పక్షాన పోరాడుతున్న విద్యార్థుల నాయకుల గొంతులు నొక్క లేదన్నారు. ఎస్సి సామజిక వర్గానికి చెందిన వి సి, విశ్వ విద్యాలయం లో ఎలాంటి సామజిక ఉద్యమాలు. ఎలాంటి నినాదాలు ఇవ్వొద్దు అని ఆదేశాలు జారీ చేయడం అభ్యఅంతరకరమని పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. వీసి తన వైఖరి మార్చుకోవాలని శ్రీకృష్ణ తెలిపారు. ఈ దేశ ప్రజల కోసమే గాక ఇతర దేశాల ప్రజల గొంతుక ఉస్మానియా విశ్వావిద్యాలయ మన్నారు. అనేక మానవ హక్కులు, విద్యార్థుల హక్కులు, ఆచార్యుల హక్కుల కోసం, మలి, తొలి దశ, తెలంగాణా పోరాటాల నెలవు ఉస్మానియా లేకుండా సాధ్యమయ్యేనాఅని ప్రశ్ని%శీ%చారు. ఓయూ లో జై భీమ్ అనవద్దని, జోహార్ తెలంగాణా అమర వీరులకు అనవద్దని, వీసి ఆదేశాలు అభ్యనంతర కరమని, సామజిక ఉద్యమాలు చేస్తే శిక్షలు వేస్తాం అనడం రాజ్యాంగం ఉల్ల0గనే అన్నారు. ఇంత చేసిన వీసి, ఇటీవల అర్ ఎస్ ఎస్ వంద యేళ్ల వేడుకలకు అనుమతి ఇచ్చిన వీసీ, సామజిక మార్పు కోసం చేసే పోరాటాలు ఆపాలి అనుకోవడం అవివేకం అజ్ఞానంఅన్నారు. తక్షణమే అయన జారీ చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలనీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.



ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు బిసి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , గోకుల్ సరోజ ,స్రవంతి, కవిత లి కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఓబీసీ రౌండ్ టేబుల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

## అర్చక సేవా వైభవ రత్న అవార్డు ప్రధానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులకు హరిహర కళాభవన్ నందు సర్. సివి. రామన్ అకాడమి సేవా సాంస్కృతిక సంస్థ ద్వారా సభ్యుల ఆధ్వర్యంలో 33వ ఉగాది వార్షికోత్సవముల ప్రారంభం సందర్భంగా సువర్ణ ఘంటా కంకణ మరియు గోల్డ్ మెడల్ తో విజయ జనార్ధనాచార్యులను సత్కరించి అర్చక సేవ వైభవ రత్న బిరుదు ప్రధానం చేశారు. వేణుగోపాల స్వామి ఆలయం మరియు ఇతర దేవాలయాల అభివృద్ధి సమాజ సేవలకు గాను ఈ పురస్కారం లభించింది సంస్థ ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు సినీ నటులు కోట శంకర్రావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ భక్తులు కిరణ్ కుమార్ దంపతులు తిడా సూర్యనారాయణ కుమారులు తదితరులు పాల్గొన్నారు.

## వి ఎన్ రెడ్డి కాలని వెల్ఫేర్ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



కాప్రా: (మేజర్ న్యూస్)డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం డివిజన్ పరిధిలోని వి ఎన్ రెడ్డి నగర్ కాలనిలో చేపడుతున్న వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ అధికారులు, డి ఈ బాలకృష్ణ,ఏ ఈ స్వరూప,కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కనకరాజ్ గౌడ్, రామచంద్రయ్య,వాసుదేవరెడ్డి, వీరన్న,రంగారెడ్డి,బాల్ రాజ్, నగేష్,రాజశేఖర్ రెడ్డి,శ్యామ్ రావు,అంజి రెడ్డి, లక్ష్మణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములను నిషేధిత జాబిత నుంచి తొలిగించాలి



▶▶ భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

▶▶ బలవంతపు భూ సేకరణ చేయొద్దు

▶▶ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

▶▶ జిల్లా కమిటీ అధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు వినతి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17): ఫార్మాసిటీ భూ సేకరణలో భాగంగా ప్రయివేటు పట్టా భూములను నిషేధిత జాబితలో చేర్చడం జరిగిందని, అలాంటి వాటిని తక్షణ మే ప్రభుత్వం నిషేధిత జాబిత నుంచి తొలగించాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ... ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ 19,333 ఎకరాల్లో 10,200 ఎకరాలు అసైన్డ్ భూములు ఉండగా, 9133 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని తెలిపారు. ఇందులో అసైన్డ్ భూములులో ఉన్న కొండలు, గుట్టలకు పరిహారం చెల్లించకుండా.. 591 ఎకరాలు ఉన్నటువంటి ఈ కొండల, గుట్టల భూములకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు, తమ భినామిల పేరుతో సుమారు రూ. 30 కోట్లు కొల్లగొట్టారన్నారు. వీరిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 121 చదరపు గజాల కాదు 500 చదరపు గజాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. బలవంతపు భూ సేకరణ చేయొద్దని, రైతులకు ఎలాంటి సమచారం ఇవ్వకుండా వారి భూముల్లో సర్వేలు చేయడం, రైతులను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రోడ్డుకు ఇరువైపు ఎకరాకు 1000 గజాల జాగా ఇవ్వాలన్నారు. నిర్వాసితుల కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాంచందర్, జగదీశ్, జగన్, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నర్సింహ్మ, సీహెచ్ జంగయ్య, ఎన్. రాజు, అంజయ్య, జంగయ్య, డి. కిషన్, సుమలత, రుద్రకుమార్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలి

▶▶ రాష్ట్ర అసెంబ్లీ సభాపతిని అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్లు

▶▶ కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17):తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీలో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బి ఎం సి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించుకోవడం మన కర్తవ్యమని ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ఇంకా చాలా జాగ్రత్తగా మాట్లాడాలి కానీ ఒకరిని హేళన చేసి మాట్లాడినంత మాత్రాన గొప్ప విషయం కాదని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సభాపతి అయినటువంటి గౌరవ స్పీకర్ ని అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్టుగానే భావించాలిని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంత్రులుగా పనిచేసిన కేటీఆర్ కి అలాగే జగదీశ్వర్ రెడ్డి కి తెలవకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మాజీ మేయర్ పారిజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, క్యారగారి శ్రీధర్, అమృత నాయుడు, గుర్రం లక్ష్మారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, పెద్దబావి బాబు, గిరి ముదిరాజ్, సామ వరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కమిషనర్‌కి వినతిపత్రం




మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 17)ః ప్రజా సమస్యలపై మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మనికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గుడ్ మర్నింగ్ మణికొండ కార్యక్రమం చెపట్టి ప్రతి కాలనీకి తిరుగుతూ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు సమస్యలపై విన్నవించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పెంటయ్యనగర్, వినాయక్‌నగర్, సాయి గౌతమ్‌నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలతో పాటు దాదాపు మణికొండ మొత్తంగా రోడ్లు కడు దీన స్థితిలో చెత్తా చెదారంతో నిండి, ఎగుడు దిగుడు గుంతల మయంగా ఉన్న వాటిని బాగుచేయాలని అన్నారు. డ్రైనేజి పొంగి పొర్లుతూ దుర్గంధంతో పాటు దొమల నివారణచర్యలు చెపట్టాలని అన్నారు. వీధి కుక్కల షెల్టర్ హోమ్ కట్టాలని, నెమలి నగర్ నూతన కమ్యూనిటి హాల్ కట్టాలని, శానిటేషన్ సిబ్బందికి 15రోజుల సెలవు ఇవ్వాలని తదితర సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, దిలిప్, రాజేంద్రప్రసాద్, కిరణ్‌యాలల, జై, సుమనళిని, భానుచందర్, రాఘవరెడ్డి, బొడ్డు శ్రీధర్, కృపాకర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సాధికారత సాధ్యం

★ బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ యాదగిరి

★ బీటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు






మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 17) : సమానత్వంతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ యాదగిరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బీటీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, మహిళ ఉపాధ్యాయులను ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. మహిళలకు సమాన హక్కులు, సమానత్వం, సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 1995 బీజింగ్ డిక్లరేషన్ ప్రకారం మహిళల హక్కులు, లింగ సమానత్వం, సాధికారత కోసం 30 ఏండ్లలో అనేక మార్పులు వచ్చాయని, మహిళల సమానత్వం కోసం, భద్రత, రక్షణ, బాల్య విహాహలు, సామాజిక న్యాయం, గర్భా ధారణ, వితంతు విహాహలు, వరకట్నం వంటి వాటిపై ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన 193 దేశాలలో 1583 చట్టాలు అమలులో ఉన్నాయని, కానీ వాటిలో కొన్ని మాత్రమే అమలు అవుతున్నాయన్నారు. మహిళా సాధికారత కోసం బహుజన టీచర్స్ ఫెడరేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీకాంత్, మండల నాయకులు నాగరాజు, ప్రధానోపాధ్యాయులు నిర్మల, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు వెంకటేష్, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు ఈశ్వరమ్మ, వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల బతుకుల్లో వెలుగులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 17)ః ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తేనే మాదిగల బతుకుల్లో వెలుగులు వస్తాయని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ అన్నారు. చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఎమ్మార్పీస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తేనే మాదిగల బతుకుల్లో వెలుగులు వస్తాయన్నారు. ఎస్సీ వర్గీవకరణ మాదిగల 70ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. ఎన్నో రాజకీయ పార్టీల్లో చేరాలని పదవులు, టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్‌లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఘనపురం అధ్యక్షులు ఇదులపల్లి రాములు, మల్కాపురం అధ్యక్షులు ఘండు శాంతికుమార్, గుండాల అధ్యక్షులు కొండాపురం మల్లేష్, గొల్లపల్లి అధ్యక్షులు గాజులగూడెం వెంకటేశ్, అల్లవాడ అధ్యక్షులు శివగళ్ల విజయ్‌కుమార్, ఎన్కేపల్లి అధ్యక్షులు మాదిగ ప్రసాద్, బి.మల్లేష్, కె.శివ, బల్‌లింగం, రాజు, కుమార్, సత్యనందం, గండు అశోక్, వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

తాజా మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 17 )పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని 15వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ చెప్పారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ ఉన్నత పదవులు డబ్బులతో సాధించలేమని విద్యతోనే అది సాధ్య మవుతుందని పేర్కొన్నారు. పరీక్షలు అంటే విద్యార్థులు భయపడవద్దని ప్రణాళిక బద్ధంగా చదివి అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రథమ బహు మతిగా 5,116 రూపాయలు ద్వితీయ బహుమతిగా 2,016 అందిస్తానని ప్రకటించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యా యురాలు విద్యావతమ్మ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరిని ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ప్రధా నోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి17): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,దేవేంద్ర పౌండేషన్ సభ్యులు తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు.ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానాన్న మాజీ హోంశాఖ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్ గౌడ్ 73వ జన్మదిన సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి వైద్యశాల సౌజన్యంతో నేడు మంగళవారం శ్రీనగర్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగుతుందని కంటి సమస్యలు ఉన్నవారు సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.వెంట ఆధార్ జిరాక్స్,ఫోన్ నెంబర్ తెచ్చుకోవాలని సూచించారు.

# కేర్ హాస్పిటల్స్ బంజారా హిల్స్‌లో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి విజయవంతమైన గుండె చికిత్స



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ కేర్ హాస్పిటల్స్, బంజారా హిల్స్ వైద్యులు 68 ఏళ్ల శ్రీమతి సుభాషిణిని (పేరు మార్చబడింది) ప్రాణాపాయ పరిస్థితి నుండి విజయవంతంగా కాపాడారు. ఆమె తీవ్రమైన గుండెపోటుతో పాటు రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, ఊపిరితిత్తుల వ్యాధి, మరియు షుగర్ వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేర్చబడ్డారు.డా. వి. సూర్య ప్రకాశ రావు నేతృత్వంలోని కార్డియాలజీ నిపుణుల బృందం, గుండె ధమనుల్లో గడ్డలను తొలగించేందుకు పర్కుక్యూటేనియస్ కరోనా రీ ఇంటర్వెన్షన్ (%ూజ×%) ను నిర్వహించారు. గుండె ధమనుల్లో మార్పులను ఖచ్చితంగా అంచనా వేయడానికి ఇన్‌ట్రా-వాస్క్యులార్ అల్ట్రాసౌండ్ (%×ఎఖూ%) ను ఉపయోగించారు. శస్త్రచికిత్స సమయంలో గుండె పనితీరును మెరుగుపరచడానికి ఇంపెల్లా స్మార్ట్ అసిస్ట్ అనే ఆధునిక మెకానికల్ సపోర్ట్ డివైస్‌ను వినియోగించారు.చికిత్స అనంతరం, రోగిని 5-7 రోజులపాటు ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచి పర్యవేక్షించారు.డా. వి. సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ, "శ్రీమతి సుభాషిణి పరిస్థితి అత్యంత క్లిష్టమైనది. ఆధునిక సాంకేతికతలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం సహాయంతో ఆమెను విజయవంతంగా రక్షించగలిగాము. ఈ విజయం మా గుండె సంరక్షణ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

# జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రామ్‌ని ప్రారంభించిన అపోలో - కీళ్ల నొప్పుల చికిత్సలో మరో అధ్యాయం

హైదరాబాద్,మార్చి మేజర్ న్యూస్ శస్త్ర చికిత్స అవసరం లేకుండానే కీళ్ల నొప్పులు మాయం చేసే కార్యక్రమాన్ని అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా ప్రారంభించింది. జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో మార్చి 17న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి ఇది ఒక వరమనే చెప్పుకోవచ్చు. బాధితుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శస్త్రచికిత్స అవసరం లేకుండానే దీనిని రూపొందించారు. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్, వాపు సమస్యలు, స్నాయువు గాయాలతో బాధపడుతున్న రోగుల అవసరాల తీర్చేలా డిజైన్ చేశారు. అసౌకర్యం కలగకుండా, శస్త్ర చికిత్స అవసరం లేకుండానే నొప్పులను తగ్గించే విధంగా దీనిని రూపొందించారు.

అన్ని వయస్సుల వారికీ ఉపయోగం...

అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ... "జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రామ్ రోగికి సౌకర్యవంతంగా ఉండే చికిత్స. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న అన్ని వయస్కుల వారికి ప్రయోజనం చేకూర్చేలా దీన్ని రూపొందించారు. ఇందులో భాగంగా టైలర్డ్ అడ్వైజ్, ట్రీట్మెంట్, థెరపీస్, రీహాబిలిటేషన్ , పోషకాహారం, అవసరమైన ప్రత్యామ్నాయ చికిత్సలు- '3 %ం%' పై దృష్టి పెడుతుంది. బాధితులు కీళ్ల సమస్యల నుంచి బయటపడటంతోపాటు సుదీర్ఘకాలంపాటు ఆరోగ్యవంతమైన జీవనశైలితో గడిపేందుకు ఇది ఉపయోగపడనుంది. కీళ్ల పనితీరు మెరుగుపరిచి బాధితులను శక్తివంతులను చేయాలనే కృతనిశ్చయంతో మేం పని చేస్తున్నాం" అని అన్నారు.

"కీళ్ల నొప్పుల నుంచి కాపాడటానికి ఈ నూతన కార్యక్రమం ఆర్థ్రోస్కోపిక్ పద్ధతులను చికిత్సలతో అనుసంధానిస్తుంది. కీళ్ల పనితీరును మెరుగుపరచడం,పూర్తి కీలు మార్పిడి అవసరం లేకుండా సమస్య నివారించడంపై మేము దృష్టి సారించాం" అని అపోలో హాస్పిటల్స్ చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ %డ% ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కె జె రెడ్డి అన్నారు. ఆర్థ్రోస్కోపీ %డ% స్పోర్ట్స్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రవితేజ రుద్రరాజు మాట్లాడుతూ.. "ఈ కార్యక్రమం అత్యాధునిక రీ జెనరేటివ్ చికిత్సలను




సమగ్రమైన రీహాబిలిటేషన్, పోషకాహార పద్ధతులతో మిళితం చేసి సమగ్ర చికిత్స మార్గాన్ని అందిస్తుంది. తద్వారా కీళ్ల సమస్యలకు ముందుగానే ప్రభావవంతమైన చికిత్స అందేలా తోడ్పడుతుంది"అని అన్నారు. జాయింట్ ప్రిజర్వేషన్ ప్రోగ్రాంలో భాగంగా ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా (%ూ=ూ%) చికిత్స, అత్యాధునిక స్టెమ్ సెల్ వినియోగం వంటి మార్గదర్శక పునరుత్పత్తి చికిత్సలతో పాటు అధునాతన ఆర్థోబయోలాజిక్ చికిత్సలను ఉపయోగించడం ద్వారా, రోగులు తమ కీళ్ల పనితీరును మెరుగ్గా నిర్వహించుకోవడానికి అవకాశం కల్పిస్తారు. ఇందులో కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి, సిడ్నీ రాయల్ ప్రిన్స్ ఆల్ఫ్రెడ్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్, ఆర్థ్రోస్కోపిక్ %డ% మోకీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ బ్రెట్ ఫ్రిట్ష్, జూబ్లీ హిల్స్- అపోలో హాస్పిటల్స్ సీఈఓ తేజస్వి రావు, అపోలో హాస్పిటల్స్ చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ %డ% ఆర్థ్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కె జె రెడ్డి , అపోలో హాస్పిటల్స్‌లోని ఆర్థ్రోస్కోపీ %డ% స్పోర్ట్స్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రవి తేజ రుద్రరాజు, అపోలో హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్-ఆర్థ్రోస్కోపీ %డ% స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్ కౌశిక్ రెడ్డి, షోల్డర్ సర్జన్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రశాంత్ మేష్రామ్, ఫుట్ %డ% యాంకిల్ సర్జన్ కన్సల్టెంట్ డాక్టర్ వరుణ్ కొమ్మాలపాటి పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

## సూచిరిండియా అధినేత లయన్ కిరణ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని సూచిరిండియా అధినేత లయన్ కిరణ్ అన్నారు. సోమవారం బంజారాహిల్స్ రాడిసన్ బ్లూ హెూటల్ లో డాక్టర్ లయన్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ప్రముఖులు సినీనటుడు సయ్యద్ సోహెల్ ముస్లిము పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ కిరణ్ మాట్లాడుతూ... ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవా ది దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అనాథ ముస్లిం బాలలకు ఇఫ్తార్ విందు తో పాటు బట్టలు ఇచ్చారు.. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న వారు రంజాన్ పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కార్మికుడికి అండగా నిలిచిన కార్మిక నేత.. రవిసింగ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీ" లో బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీలో మానేయడం జరిగింది... బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడికి గ్రాటీట్యూడ్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి బాబర్ సింగ్ యాదవ్ కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించారు. కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

## టిపిసిసి ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో బీసీ కుల గణనను చేపట్టి, అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ అన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ద్వారానే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో కీలకమైన బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణ, దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రవేశ పెట్టడం హర్షణీయం అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ చట్ట సవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ సభలో ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. బీసీల రిజర్వేషన్లను కేంద్రం 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. అలాగే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టే బిల్లును కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కాగా ఈ బిల్లులకు సభలో ఆమోదం లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చినప్పుడే ఆ వర్గాలు ఆనందంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఆ ఫలితాలు వారికి అందాలని ఆకాంక్షించారు. నిరుద్యోగులకు యువ వికాసం పేరుతో రూ.3 లక్షలు అందజేయడం హర్షనీయమన్నారు.

# వర్గీకరణ బిల్లు ఆమోదం, మాల జాతికి బ్లాక్ డే : మాల మహానాడు




హైదరాబాద్ / మేజర్ న్యూస్ :అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన రోజు, దళితులకు. మాల జాతికి చీకటి రోజు (బ్లాక్ డే )అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటించారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాల యంలలో జరిగిన అత్యవసర సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. దళిత కులాల భవిష్యత్తుకు సంబంధించిన వర్గీకరణ అంశంపై విస్తృతంగా చర్చించకుండా అసెంబ్లీ ఆమోదించడంతో రాజ్యాంగం ఖూనీ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలోని అన్ని దోపిడీకుల పార్టీలు దళితులను అనిచి వేయడం కోసం ఐక్యమయ్యారని ఆరోపించారు తప్పుల తడకగా ఉన్న జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదిక మీద . కనీసం చర్చించుకుండా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లును ఆమోదించి, మెజార్టీ దళిత కులాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. వర్గీకరణపై హైకోర్టులో పలు రిట్ పిటిషన్లు పెండింగ్లో ఉన్నప్పటికీ వాటికి ప్రభుత్వం సమాధానం చెప్పకుండా అగ మేఘాల మీద వర్డీకరణ బిల్లును ఆమోదించడం వెనక రాజకీయ సామాజిక కుట్ర ఉందని ఆరోపించారు. మాలల భవిష్యత్తును దెబ్బతీయడానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి ఆ పార్టీని తెలంగాణలో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం. రాష్ట్ర అసెంబ్లీ ఏకపక్షంగా తీసుకున్న రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకగాచట్టాన్న హైకోర్టు. సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని, పెద్ద ఎత్తున న్యాయపోరాటం చేస్తామని అన్యాయపు చట్టాన్ని న్యాయబద్ధంగా అడ్డు కుంటామని ప్రకటించారు. మాలల కు వ్యతిరేకంగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెడితే కనీస స్పందించకుండా జాతి పక్షాన గళం వినిపించకుండా సీఎం రేవంత్ రెడ్డికి బానిసలుగా మారిపోయి, మాల జాతికి ద్రోహం చేసిన మాల మంత్రులు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల దిష్టిబొమ్మలకు శవ యాత్ర చేయాలని కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. అసెంబ్లీలో బిల్లును ఆమోదించడానికి నిరసనగా తెలంగాణ వ్యాప్తంగా అధికారపక్ష మంత్రులు, ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎంపీలను, మాలలు అడ్డు కోవాలని నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్. రాజు. జాతీయ ప్రధాన కార్యదర్శి సంకు శ్రీనివాసులు తెలంగాణ రాష్ట్ర స్టేట్ అధ్యక్షులు జేఎన్ రావు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ (లీగల్ సెల్) గోలి నరేష్. గ్రేటర్ నాయకులు మద్దిల ప్రవీణ్ కుమార్. చుపర్తి సుబ్బారావు. అక్కి దాసు రవీంద్రబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణంపై ప్రజావాణిలో పిర్యాదు చేసిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి లో ఆదర్శనగర్ లో ఓ బిల్డర్ నిర్మించిన అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని 'ప్రజా వాణి'లో మున్సిపల్ అధికారులకు జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి ఫిర్యాదు చేశారు.స్టేటస్కో లో నిర్మాణం చేస్తున్న సందర్భంలో కంటెంప్ట్ కూడా ఫైల్ చేసినా బిల్డర్ బాజాప్తా నిర్మాణం చేశాడని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# ప్రభుత్వంపై పైసా భారం పడని యూనియన్‌లను వెంటనే పునరుద్ధరించాలి

-విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యత సంస్థ డ్రైవర్ల కే కల్పించాలి -ఔట్ సోర్సింగ్ నియామకాలు రద్దు చేయాలి -కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి -మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 8 గంటల పని దినాలను కొనసాగించాలి -ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కార్మికులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నడుచుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే యూనియన్ లను పునరుద్ధరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడంలో అంతర్యం గోచరించట్లేదని టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం డిపో వద్ద జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల నుద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులపై చూపిన వివక్షతను జీర్ణించుకోలేని సిబ్బంది ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఉందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయిన్నప్పటికీ ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్దరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయక పోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ప్రభుత్వంపై ఒక్కరుపాయి ఖర్చు లేని కార్మిక సంఘాలను వెంటనే పునరుద్దరించాలని,ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం పక్రియ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అపాయింటెడ్ డే ప్రకటించి 2021వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఫిక్సేషన్ చేసి మాష్టర్ స్కేల్ అమలు చేయాలన్నారు..వేతన సవరణలో జాప్యం అవుతున్నందున ఐ ఆర్ ప్రకటించాలన్నారు. కారుణ్య నియామాకాల ద్వార రెగ్యులర్ ప్రాతిపాధికన ఉద్యోగాలు ఇవ్వాలని, కన్సాలిడేటెడ్ పై పనిచేస్తున్న అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు 2019 సమ్మె కాలంలో పెట్టిన పోలీస్ కేసులను ఎత్తివేయాలన్నారు. 2017 వేతన సవరణ కు సంబందిచి అలవెన్స్ లను పెంచాలి,వేతన సవరణ అరియర్స్ లెక్కలు చేసి 5సంవత్సరాల కాలపరితికి వడ్డితో సహా చెల్లించాలన్నారు. హైకోర్ట్ ఆదేశాల ప్రకారం ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి కార్మికుల ఐక్యతను గుర్తించాలన్నారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 8 గంటల పని దినాలకు యాజమాన్యం తిలోదకాల పలికి 14 నుండి 16 గంటలకు పెంచిన పనిభారాలను తగ్గించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి విద్యుత్ బస్సూలను ఆర్టీసీ కొనుగోలు చేసినచో ఆర్టీసీలకు సబ్సీడీ,రాయితీలను ఇవ్వాలి,విద్యుత్ బస్సుల వలన ఏ ఒక్కరి ఉద్యోగం పోకుండ చర్యలు తీసుకుని విద్యుత్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతో నడపాలి, ఆర్టీసీ గ్యారేజి సిబ్బందితో మెయింటనెన్స్ చేయించాలి,ఆర్టీసీలో ఔట్ సోర్సిగ్ నియామాకాలను రద్దు చేయాలన్నారు. వైస్ చైర్మన్ అబ్రహం మాట్లాడుతూ 25 మార్చి2025 న డా:సంజీవ రెడ్డి జాతీయ అద్యక్షులు ఐఎన్టీయుసి అధ్యక్షతన జరపాలనుకున్న రాష్ట విస్తృత స్తాయి జనరల్ బాడి సమావేశం అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని, కమిటీ సభ్యులు గుర్తించాలని తెలిపారు. సమావేశ తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జియావుద్దిన్ స్టేట్ సెక్రటరీ, కె.టి.రెడ్డి రాష్ట ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఐలేష్ గౌడ్ డిపో గౌరవాద్యక్షులు ఐఎన్టీయుసీ నాయకులు,రాఘవేందర్ రావు యూత్ కాంగ్రేస్ నాయకులు,సి.హెచ్ యాదగిరి జోనల్ నాయకులు,బి.అశోక్ రీజినల్ నాయకుడు సిహెచ్.పరమేశ్వర్ డిపో కార్యదర్శి కల్పన,బాలక్రిష్ణ యం.రమేష్,బి.సునిత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేద్దాం - ప్రాణదాతలుగా నిలుద్దాం

▶▶ సామాజిక కార్యకర్త శంకర్ సేవా కార్యక్రమాలు హర్షణీయం ▶▶ స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనేటి సమాజంలో జరుగుతున్న ప్రమాదాలు, ఆనారోగ్యసమస్యల మూలంగా సరైన సమాయానికి రక్త అందక ఎంతో మంది రోగులు ప్రాణాలను వదిలేస్తున్నారని అలాంటి వారికి రక్త దానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవాల్సిన అవసరం ఉందని స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతు బజార్ వద్ద ఉన్న బ్యాంబ్ ట్రీపార్క్‌లో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో సంజయ్ కుమార్ పాల్గొని గత 15 సంవత్సరాలుగా సమాజ హితం కోరుతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేపూరి శంకర్ సేవా కార్యక్రమాలు హర్షణీయమన్నారు. రక్తం అందక ఆపదలో ఉన్న వారు సామాజిక సేవకులు శంకర్‌కు సమాచారం అందిస్తే తక్షణమే తన వంతు సేవగా దాతలను సమకూర్చి రక్త్తం అందించే ఏర్పాటు చేయడంతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్త నిల్వల కోసం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లు నిర్వహిస్తున్న చేపూరి వంకర్ సేవలకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, సునీత, సుజాత, యోగిత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పలి వెంకటేశ్ యాదవ్‌కు ఘన సన్మానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట ఉపాధ్యక్షులుగా బొప్పలి వెంకటేష్ యాదవ్ ఏన్నికయ్యారు. ఈ మేరకు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు,జాతీయ యుద్ధ నౌక అవార్డు గ్రహీత మేకల రాములు యాదవ్,కార్య నిర్వాహక అధ్యక్షులు గుడిగె శ్రీనివాస్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట ఉపాధ్యక్షులుగా ఏన్నికయిన బొప్పలి వెంకటేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. ఈమేరకు సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్య నిర్వాహక అధ్యక్షులు జి.శ్రీనివాస్ యాదవ్‌ల చేతులమీదుగా ప్రత్యేకంగా బొప్పలి వెంకటేష్ యాదవ్ నియామక పత్రాన్ని అందుకుని,అనంతరం మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తెలంగాణ రాష్ట పోరాట సమితి ఉపాధ్యక్షులుగా ఏన్నుకున్నందుకు యాదవ కుల బంధువులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తనకు సమితి రాష్ట ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు అప్పగించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్,కార్య నిర్వాహక అధ్యక్షులు గుడిగె శ్రీనివాస్ యాదవ్‌లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శేరిలింగంపల్లి డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మజీద్ బండలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తాను కృషి చేస్తానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ సీఎంసీ ఎన్క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వాటర్ ట్యాంకర్ల తో కాలనీ లో ఏర్పడిన ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని,అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కాలనీ వాసులు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కాలనీలో రోడ్లను, యూజీడీ పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ ఎన్క్లేవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : ప్రభుదాస్



కాప్రా:(మేజర్ న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకెళ్తానని డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ ను అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం పార్క్ లో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యను త్వరలో పూర్తి చేస్తాననీ హామీ ఇచ్చారు. అంతేగాక డివిజన్ పరిధిలోని ఆయా కాలనిలలో నెలకొన్న సమస్యలను దిశల వారిగా పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ లోకేష్, ఏఈ లింగారావ్,అశోక్, కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డ రాధాకృష్ణనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. తమ కాలనీలో సిసి రోడ్స్,పార్క్బు డెవలప్ మెంట్ సమస్యలను పరిష్కరించాలని ఆర్ కె నగర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. స్ట్రీట్ 1 లో రైల్వే గేట్ మూసివేత, నూతనం గా ఏర్పడబోయే రైల్వే స్టేషన్ కు రాధాకృష్ణ నగర్ రైల్వే స్టేషన్ అని నామకరణం చేయిం చాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. దీనికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సానుకూలం గా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెం ట్ సోమ్ శేఖర్,వైస్ ప్రెసిడెంట్ గుప్తా, సెక్రటరీ రవికిరణ్,పి.విజయ్ కుమార్, పి. విక్రమ్, మసాయికార్తీక్, సాయి చలపతి, రిటైర్డ్ ఐఆర్ టీఎస్ రైల్వే అధికారి ఎన్.రంగారావు, బిఆ ర్ఎస్ సీనియర్ నాయకులు జనార్దన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.